క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): కంకోల్ గ్రామంలో సర్పంచ్ విశ్వనాథం, ఎంపీపీ శైలజా శివశంకర్, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, అంబేడ్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బుధవారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీశైలం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ యువసేనలో చేరిక



నీలం మధుతో సర్పంచ్, నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): రాళ్లకత్వ సర్పంచ్ రమా, కాంగ్రెస్ నాయకుడు మల్లేశ్‌లు బుధవారం చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ యువసేనలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎంఆర్‌లో చేరిన సర్పంచ్, మల్లేశ్ తదితరులను నీలం మధు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన యువసేనలో చేరుతున్న ప్రతీ ఒక్కరిని ఆహ్వానిస్తున్నామన్నారు. రాళ్లకత్వ సర్పంచ్ రమాతోపాటు నాయకులు మల్లేశ్ తనకు అండగా ఉంటారన్నారు. కాంగ్రెస్‌లో నాయకత్వలోటు ఉందని, సర్పంచ్‌లకు, కార్యకర్తలకు సముచిత స్థానం లేకపోవటంతోనే ఎన్ఎంఆర్‌లో చేరుతున్నట్లు సర్పంచ్ రమా ప్రకటించారు. నీలం మధు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై తాము సేనలో చేరినట్టు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన మహేశ్, నారబోయిన శ్రీనివాస్, గ్యారాల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



కాలనీ వాసులకు నీటిని పంపిణీ చేస్తున్న చంద్రారెడి

జిన్నారం(పటాన్‌చెరు): నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలర్ చంద్రారెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో బుధవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సొంత ఖర్చులతో నీటి సమస్య ఉన్న కాలనీలకు నీటిని సరఫరా చేయించేలా చర్యలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి నీటి ట్యాంకర్‌ను ప్రారంభించి ప్రజలకు నీటిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముందస్తుగా నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేయించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయించేలా చర్యలు చేపడుతామన్నారు.

అంబలి కేంద్రం ఏర్పాటు

హత్నూర(సంగారెడ్డి): గమ్యం అసోసియేషన్ చైర్మన్ సురేందర్ రెడ్డి ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తలారి రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని రహదారి వెంబడి వెళ్లే బాటసారులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా వారు నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, రాజమల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, యాదగిరి, ప్రమోద్, సుధాకర్ రెడ్డి, సంతోష్ గౌడ్, సాయిప్రసాద్, బిక్షపతి, గోపాల్ రెడ్డి, శ్రీశైలం, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏవోకు వినతి

సంగారెడ్డి మున్సిపాలిటీ: నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన టీ సేవ్ భాగంగా అయిదో రోజు బుధవారం కలెక్టరేట్ ఏవో కార్యాలయంలో నిరోద్యోగ సమస్యపై చేస్తున్న పోరాటం గురించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి, సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాయినాథ్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు, కల్యాణిబాబుగౌడ్, అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంజీవ్ రావు, నాయకులు గోవింద్, జోనా నరేష్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు సతీష్, జహీరాబాద్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దత్తరెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని తారా క్యాంపస్‌లో ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

సమస్యలు పరిష్కరించండి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్



సమస్యలు వివరిస్తున్న సభ్యుడు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ ప్రవీణ అధ్యక్షతన నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా సభకు హాజరయ్యారు. బొంతపల్లి, దోమడుగు పారిశ్రామిక వాడల్లోని పలు రసాయన పరిశ్రమల నుంచి రాత్రి సమయంలో కాలుష్య జలాలు విడుదల చేస్తున్నారని సభ్యులు గోవర్ధన్‌గౌడ్, నాగేందర్‌గౌడ్‌లు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై పీసీబీ ఏఈ అజయ్ స్పందిస్తూ కాలుష్య జలాలు వదులుతున్న పరిశ్రమలకు నోటీసులను అందిస్తున్నామన్నారు. విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు అధికారులను డిమాండ్ చేశారు. అవసరం మేరకు విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్పారు. గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు గోవర్ధన్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రాజ్యలక్ష్మిలు సూచించారు. పైప్‌లైన్‌లలో లీకేజీలు కూడా తీవ్రంగా ఉన్నాయని వీటిని సరిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యుడు డిమాండ్ చేశారు. కోతులు, అడవి పందులతో పంటలకు నష్టం వాటిల్లుతుందని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని సభ్యుడు నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి ఫారెస్టు అధికారులకు సూచించారు. అన్నారం నుంచి జిన్నారంకు వచ్చే రహదారిపై గుంతలు తీవ్రంగా ఉన్నాయని, వాటిని మరమ్మత్తులు చేయాలని అన్నారం సర్పంచ్ మురళి సూచించారు. గుమ్మడిదలలోని ఎర్ర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని ఇరిగేషన్ శాఖ అధికారి తెలిపారు. బొంతపల్లిలోని వీరన్నచెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టాలని సభ్యులు ఆలేటీ నవీన, మమత, నాగేందర్‌గౌడ్‌లు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తగిన స్థలం చూపాలని సభ్యులు డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రావుకు సూచించారు. త్వరలోనే ఈ విషయమై చర్యలు చేపడుతామని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయిస్తున్నామని ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్‌లు తెలిపారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మంజుల పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ రవీందర్‌గౌడ్



డెంటల్ వైద్య సేవలను పరిశీలిస్తున్న రవీందర్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీందర్‌గౌడ్ సూచించారు. ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా బుధవారం జిన్నారంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్, డెంటల్, క్యాన్సర్, గైనిక్ పరమైన వైద్య సేవలను నిర్వహించారన్నారు. ఆయా గ్రామాల నుంచి 400మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. అవసరమైన వారికి మందులను కూడా పంపిణీ చేశారని చెప్పారు. ఇలాంటి శిబిరాలను మారిన్ని ఏర్పాటు చేసి పేదలకు ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, అసోసియేషన్ అధికారి ప్రశాంత్, కో ఆర్డినేటర్ సురేష్, సిబ్బంది కుమారి, రాధిక, సుందరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కార్యదర్శులదే కీలకపాత్ర



వినతి పత్రం ఇస్తున్న జూనియర్ కార్యదర్శులు



ఝరాసంగంలో కేక్ కట్ చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

రాయికోడ్(అందోల్): గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర అని జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రం రాయికోడ్‌లోని ఐకేపీ సమావేశ మందిరంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాల జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత నాలుగేళ్లలో మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ఎంతో నిబద్ధత కలిగిన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మమత, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: ప్రొబిషన్ కాలం పూర్తి చేసుకున్న తమను రెగ్యులరైజ్ చేయాలని మొగుడంపల్లి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. 4 సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంపీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, ఎంపీడీఓ, ఎంపీఓ, వైస్ ప్రెసిడెంట్ యాసిన బేగం, కోఆప్షన్ సభ్యుడు అర్షద్ పటేల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో విధుల్లో చేరామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రొబిషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. తమను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ హామి ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

ఝరాసంగం(జహీరాబాద్): తమకు ప్రొహిబిషన్ కాలం పూర్తి కావడంతో రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. బుధవారం ఝరాసంగం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రెగ్యులరైజ్ చేయాలని ఎంపీడీవో సుజాత, సూపరిటెండెంట్ మారుతి విఠోబా, ఎంపీఓ లక్ష్మయ్యలకు వినతి పత్రం అందజేశారు.

కోహీర్(జహీరాబాద్): నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన వారిని రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎంపీడీఓ సుజాత నాయక్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ క్యాదర్శులు సందీప్, ప్రశాంత్, నాగయ్య, తుకారామ్, మహేశ్, రవి, లావణ్య, కళావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్ టౌన్: ప్రభుత్వ గుర్తింపు లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రమేశ్ అధికారులను కోరారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతోనే జిల్లాలో గుర్తింపులేని స్కూళ్ల నడుస్తున్నాయన్నారు. పిల్లల నుంచి అధిక ఫీజులు వసూల్ చేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని వాపోయారు. జహీరాబాద్‌లోని ఓ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేని కారణంగా 8మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయలేకపోయారన్నారు. విద్యాశాఖ అధికారులు గుర్తింపులేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాజేష్, చంద్రవర్ధన్, మల్లేష్, హరీశ్, రాఘవేంద్ర, ధన్‌రాజ్‌లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని మార్వాడీగల్లికి చెందిన యాకూబ్‌అలీకి నిత్యావసర సరుకులను విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్, కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ యాకూబ్‌అలీ కాళ్లనొప్పితో బాధపడుతున్నాడని తెలుసుకొని పూటగడవని స్థితిలో ఇబ్బంది పడుతున్నాడని బుధవారం ఖేడ్‌కు వచ్చి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, నాయకులు మున్వర్ ఖురేషి, రసూల్, సోహెల్, కృష్ణమూర్తి, ప్రవీణ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో కాట శ్రీనివాస్ గౌడ్



ఇఫ్తార్‌లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: రంజాన్ నేపథ్యంలో పటాన్‌చెరు మండలం నందిగామలోని మదీన మసీదులో కాంగ్రెస్ నాయకుడు గోరే మియా ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ శివానందం, ఉప సర్పంచ్ శ్రీశైలం, భానూర్ ఉప సర్పంచ్ ఇక్బాల్, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు విరాళం



విరాళం అందిస్తున్న ఎడ్ల రమేశ్

జిన్నారం(పటాన్‌చెరు): కానుకుంట గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప దేవాలయ పెద్ద పండుగ నిర్వహణకు అమీన్‌పూర్ కౌన్సిలర్, బీజేపీ నేత ఎడ్ల రమేశ్ రూ. 50వేలు బుధవారం నిర్వాహకులకు అందజేశారు. దీనికి ఉత్సవాల నిర్వాహకులు ఎడ్ల రమేశ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

◆ **అంబేడ్కర్, పూలే సేవాసమితి అధ్యక్షుడిగా భీంసేన**

నారాయణఖేడ్: అంబేడ్కర్, పూలే సేవాసమితి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా నారాయణఖేడ్‌కు చెందిన ఇరక్‌పల్లి భీంసేనని నియమించారు. నారాయణఖేడ్‌లోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ రహీం, వైపండరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీంసేన ఇదివరకు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉండటంతోపాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నందునా ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేశామన్నారు.

◆ **మహిళా పారిశ్రామికవేత్తలకు అవగాహన**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మై ఫెయిర్ విల్లాస్ ప్రాంగణంలో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉమెన్ ఎన్విషన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రవీణ మహిళ వ్యాపారవేత్తలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అధ్యక్షుడు ఈశ్వర గారి రమణ, సభ్యులు కవితలు పాల్గొన్నారు.

◆ **పారిశుద్ధ్యం అమల్లో నిర్లక్ష్యం వద్దు**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలో పారిశుద్ధ్యం అమలు తీరును బుధవారం తెల్లవారుజామున రామచంద్రాపురం సర్కిల్ ఉప కమిషనర్ బాలయ్య పరిశీలించారు. వడ్డేరబస్తీలో స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ వస్తున్నాయా? లేదా వంటివిషయాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రతీ ఒక్కరూ ఎక్కడ పడితే అక్కడ చేత్త వేయొద్దని కోరారు. ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోల్లోనే చెత్తను ఇవ్వాలన్నారు.

◆ **ముగిసిన వీరభద్రేశ్వర స్వామి జాతర**

న్యాల్‌కల్(జహీరాబాద్): మెరియంపూర్ గ్రామ సమీపంలో గల శ్రీవీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం సమీపంలో నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి. మనూర్ మండలం కారముంగి గ్రామానికి చెందిన ప్రకాశ్ పోటీల్లో గెలుపొంది ప్రథమ బహుమతిని అందుకున్నారు.

◆ **దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో బుధవారం మార్కెటింగ్ ఇన్‌చార్జి పాండు దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ చేశారు. రెండు రోజుల క్రితం న్యాల్‌కల్‌లో నిర్వహించిన మేళాలో 25 మందికి బస్సు పాస్‌లను పంపిణీ చేసినట్టు చెప్పారు. మిగిలిన వారికి బుధవారం అందజేసినట్లు ఆయన తెలిపారు.

◆ **నిరుద్యోగ సమస్యపై రాజీలేని పోరాటం**

కొండాపూర్(సంగారెడ్డి): నిరుద్యోగ సమస్యపై రాజీలేని పోరాటం చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి పేర్కొన్నారు. బుధవారం నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కలెక్టరేట్ ఏఓ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్‌శెట్టి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించకున్న తెలంగాణలో నేటి వరకు నియామకాలు జరగకపోవడం బాధాకరమన్నారు.

◆ **అభివృద్ధి పనులకు మార్కవుట్ ఇవ్వని అధికారులు**

నారాయణఖేడ్: అభివృద్ధి పనులు చేసేందకు ముందుకు వస్తున్నా కాంగ్రెస్ సర్పంచ్‌లు ఉన్న చోట్ల అధికారులు మార్కవుట్ ఇవ్వకపోవడం సరికాదని డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పీఆర్ ఏఈ రాకేశ్, డిప్యూటీ ఈఈ దుర్గాప్రసాద్‌లను మార్కవుట్ ఇవ్వాలని బుధవారం కార్యాలయానికి వెళ్లి కోరారు. జూకల్ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద రూ.5లక్షలతో అభివృద్ధి పనులకు సర్పంచ్ 10 రోజుల క్రితం ఇసుక, కంకర, సిమెంట్ తెచ్చినా అధికారులు మార్కవుట్ ఇవ్వమంటే ఇవ్వడంలేదని వారు ఆరోపించారు.

మేరు కులస్తులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మేరు కులస్తులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీహెచ్ఎంసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని కులస్తులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు బీరంగూడ గుట్టపైన వివిధ కుల సంఘాలకు 1000 గజాల చొప్పున స్థలం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మేరు కులస్తులకు తగు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. గతంలో టైలర్స్ అసోసియేషన్ సంఘానికి 450 గజాల స్థలాన్ని ఇంద్రేశంలో కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: కుల సంఘాలు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పాటు పడాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్లో జరిగిన మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కుల సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఏకతాటి పైకి రావాలన్నారు. అనంతరం మేరు కుల సంఘం నాయకులు కార్పొరేటర్‌కు జ్ఞాపిక అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర (సంగారెడ్డి): ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఎల్ చాలా మధు, మహేందర్‌లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారుల దాహాన్ని చలివేంద్రాలు తీరుస్తాయన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ యువత మండల అధ్యక్షుడు మధు, సతీశ్, దేవులపల్లి వీరేశం గౌడ్, వెంకటేశం, అజీస్, నవీన్ గౌడ్, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

కిసాన్ సభ పోరాటం చరిత్రాత్మకం



అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభది (ఏఐకేఎస్) చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య పేర్కొన్నారు. ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవనం ఎదుట జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి స్వాతంత్రానికి పూర్వం 1936లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని ఒక పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్‌కు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి యాదవ రెడ్డి, విఠ్ఠల్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, కమిటీ సభ్యులు అమూర్తమ్మ, అశోక్, మల్లేశం, శివ కుమార్, సంగారెడ్డి, సర్సారెడ్డి, రాజ మల్లయ్య, సుజాత రైతులు లక్ష్మయ్య, సాయిలు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు, నాయకులు నిత్య విద్యార్థులే



జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో అల్లంనారాయణ,ఎమ్మెల్యే

జోగిపేట(అందోల్): జర్నలిస్టులు, రాజకీయ నాయకులు నిత్య విద్యార్థులని, ఐఏఎస్ అధికారులు ఒక్కసారి పరీక్ష రాసి పాసైతే 30 ఏళ్లు బాధ్యతలు నిర్వహించవచ్చునని, తమకు మాత్రం రోజు పరీక్షేనని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం అందోల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల సర్టిఫికేట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని సంగుపేట జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌తో కలిసి ఎంపిక చేసిన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలను ఆయన చేతుల మీదుగా అందించారు. జర్నలిస్టుల కుటుంబాలకు అండగా మీడియా అకాడమీ నిలుస్తుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లంనారాయణ అన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇవ్వడం సాధ్యమైందన్నారు.

సీపీఆర్ శిక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఝరాసంగం(జహీరాబాద్): సడెన్ కార్డియాక్ అరెస్టుతో స్పృహ కోల్పోయిన అత్యవసర సమయంలో అందించే సీపీఆర్ విధానం, శిక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య సూచించారు. బుధవారం ఝరాసంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా కింద పడిపోయి ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి సడన్ కార్డియాక్ అరెస్టు గురై స్పృహ కోల్పోయిన వ్యక్తికి పీపీఆర్‌తో ప్రాణాలు కాపాడోచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ మారుతి విఠోబా ఉపాధి హామీ, ఎంపీఓ లక్ష్మయ్య, ఏపీఓ రాజ్ కుమార్, సిహెచ్ ఓ సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో రోడ్డు



మధును సన్మానిస్తున్న నాయకులు

హత్నూర(సంగారెడ్డి): సుమారు రూ.లక్ష వెచ్చించి నస్తిపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మధు బుధవారం రోడ్డు వేయించారు. హత్నూర మండలంలోని నస్తిపూర్‌లో గత కొద్ది కాలంగా ముస్లిం స్మశాన వాటికకు, పొలాలకు వెళ్లడానికి దారి లేక రైతులు, ముస్లింలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఏల్చాలా మధు మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత డబ్బులతో ప్రజల సౌకర్యార్థం రోడ్డు పనులను చేయించామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ముస్లింలకు, రైతులకు ఉపయోకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోట స్వామి, సురేందర్, ఫైముద్దీన్, ఫిరోజ్, చోటు, కృష్ణ, నర్సింగరావు రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



జేసీబీ సహాయంతో తొలగించిన ఫెన్సింగ్

జహీరాబాద్: రంజోల్‌లో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఫెన్సింగ్‌ను తొలగించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ స్వామి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డిలు గ్రామాన్ని సందర్శించారు. ప్రభుత్వ భూమి సర్వెనెంబర్ 111లో చేపట్టిన ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని చేపట్టిన ఫెన్సింగ్‌ను తొలగించడంతో పాటు రహదారిని ఆక్రమించి పాత సామాగ్రిని డంప్ చేసిన వాటిని జేసీబీ సహాయంతో కూల్చేశారు.

ఎల్లమ్మ ఆలయం ముస్తాబు



ఆలయంలో కొలువైన ఎల్లమ్మ తల్లి

నారాయణఖేడ్: జాతర ఉత్సవాలకు నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల్ ఎల్లమ్మ ఆలయం ముస్తాబయ్యింది. ర్యాకల్ గ్రామంలో వెలసిన ఎల్లమ్మ ఆలయం చాలా ప్రాచీనమైంది. ర్యాకల్ ఎల్లమ్మ, బోరంచ పోచమ్మ అక్కాచెల్లెల్లు అని పూర్వికులు చెబుతుంటారు. గ్రామ దేవతలైన బోరంచ పోచమ్మ, ర్యాకల్ ఎల్లమ్మలను కొలిస్తే సకల శుభాలు చేకూరుతాయన్నారు.